రైతు కుటుంబాలకు అండగా ఉంటాం

రూ. 25వేల చెక్కునందజేస్తున్న చైర్మన్ చేగూరి భరత్‌కుమార్ యాదవ్

అబ్దుల్లాపూర్‌మెట్, ఏప్రిల్ 29 : బాటసింగారం రైతు సేవా సహకార సంఘం రైతు కుటుంబాలకు అండగా ఉంటుందని సంఘం చైర్మన్ చేగూరి భరత్‌కుమార్ యాదవ్ అన్నారు. సంఘంలో సభ్యుడైన బాటసింగారం గ్రామానికి చెందిన వంగూరి రామకృష్ణ గతంలో మృతి చెందాడు. ఆయన కుమారుడు వంగూరి శివదినేశ్‌కు మండల కేంద్రంలోని సంఘం ప్రధాన కార్యాలయంలో సోమవారం రూ.25 వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. సహకార సంఘం పరిధిలోని ప్రతి రైతు కుటుంబానికీ ఎల్లప్పుడూ అండగా ఉంటామన్నారు. సంఘంలో సభ్యులుగా ఉంటూ అకాల మరణం చెందిన రైతుల అంత్యక్రియలకు తమ వంతు సాయంగా రూ.25 వేల ఆర్థిక సాయం అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో డైరక్టర్ చిన్నయాదిరెడ్డి, మేనేజర్ జక్కుల ఐలేష్ తదితరులు పాల్గొన్నారు.

నర్సరీ మొక్కలను సంరక్షించాలి

కుర్మిద్దలో నర్సరీ మొక్కను పరిశీలిస్తున్న ఎంపీడీవో నరేందర్‌రెడ్డి

యాచారం, ఏప్రిల్ 29 : నర్సరీలో పెంచుతున్న ప్రతి మొక్కనూ సంరక్షించేందుకు అధికారులు కృషి చేయాలని ఎంపీడీవో నరేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని కుర్మిద్ద గ్రామంలో సోమవారం ఆయన పర్యటించారు. గ్రామంలో పెంచుతున్న నర్సరీ మొక్కలను స్వయంగా పరిశీలించారు. మొక్కల పెంపకం తీరుపై ఆరా తీశారు. అనంతరం గ్రామంలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పథకం పనులను పరిశీలించారు. పనులు జరుగుతున్న తీరును అధికారులు, కూలీలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి నర్సరీకీ తప్పనిసరిగా గ్రీన్‌నెట్ పందిరి ఏర్పాటు చేయాలని సూచించారు. ఎండిపోయిన మొక్క స్థానంలో కొత్త మొక్కను నాటి బతికించాలన్నారు. పనుల్లో ఎలాంటి అవకతవకలు జరిగినా సహించేది లేదన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో ఈజీఎస్ ఏపీవో లింగయ్య, పంచాయతీ కార్యదర్శి అనిల్‌రెడ్డి, సిబ్బంది, కూలీలు పాల్గొన్నారు.

అంబలి అందించడం అభినందనీయం

యాచారం, ఏప్రిల్ 29 : మండలంలోని మేడిపల్లి గ్రామంలో ఏవీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా ప్రజలకు అంబలి అందజేయడం అభినందనీయమని పీఏసీఎస్ డైరెక్టర్ మక్కపల్లి స్వరూప అన్నారు. గ్రామంలోని మూడు మడిగల వద్ద అంబలి కేంద్రాన్ని సోమవారం పరిశీలించారు. ఫౌండేషన్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని ఆమె సూచించారు. సేవా కార్యక్రమాల్లో భాగస్వాములవ్వాలన్నారు.

కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులను ఓడించాలి

- కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్
- జోరుగా బీఆర్ఎస్ ప్రచారం
- బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని గడపగడపకూ ప్రచారం



ఆమనగల్లు : బీఆర్ఎస్ ప్రచార వాహనాలను ప్రారంభిస్తున్న కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

ఆమనగల్లు, ఏప్రిల్ 29 : బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ గెలుపు ఖాయమని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉన్నత విద్యావంతుడైన ఆర్ ఎస్ ప్రవీణ్‌కు మార్ గురుకులాల కార్యదర్శిగా వేల మంది జీవితాల్లో వెలుగులు నింపి ఉన్నత స్థాయి ఉద్యోగాలుగా తీర్చిదిద్దారని ..అలాంటి వ్యక్తిని గెలిపిస్తే అన్ని వర్గాల వారికి మేలు జరుగు తుందన్నారు. అలవికాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కర్రు కాల్చి వాత పెట్టాలని బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలకు పిలు పునిచ్చారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ రాష్ట్రాభివృద్ధికి కృషి చేయలేదని ఆరోపిం చారు. కులం, మతం పేరుతో రాజకీయాలు చేస్తున్న ఆ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలన్నారు. అనంతరం బీఆర్ఎస్ ప్రచార వాహనాలను వారు ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు..

హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

షాద్‌నగర్ : అమలుకు నోచుకోని హామీలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని బీఆర్ఎస్ నాయకులు తీవ్రస్థాయిలో విమర్శించారు. సోమవారం కేశంపేట, కొందుర్గు, చౌదరిగూడ మండలాల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలు గడువక ముందే రాష్ట్రంలో కరువు తాండవిస్తున్నదని, కనీసం రైతుల సమస్యలను పట్టించుకునే నాథుడే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. స్త్రీలకు ఉచిత బస్సు మినహా ఏ ఒక్క గ్యారెంటీ కూడా అమలు చేయలేని స్థితిలో కాంగ్రెస్ ఉందని, రైతు రుణమాఫీపై సీఎం రేవంత్‌రెడ్డి పూటకో మాట మాట్లాడుతున్నారని ఆరోపించారు. కేవలం మాజీ సీఎం కేసీఆర్‌పై ఆరోపణలు చేయడం తప్పా రాష్ట్రాభివృద్ధికి అవసరమైన పనులపై ప్రస్తుత సీఎంకు ధ్యాసే లేదన్నారు. హామీలను కప్పిపుచ్చేందుకే యత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు అందిన సంక్షేమాన్ని వివరిస్తూ బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలనే విషయాన్ని ఓటర్లకు ప్రతి కార్యకర్త చెప్పాలని సూచించారు. ఎన్నికలు ముగిసేవరకు ప్రతి కార్యకర్త ఓ సైనికుడిలా పనిచేసి బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపునకు పాటుపడాలన్నారు. కేశంపేట మండలంలో ఎంపీపీ వై.రవీందర్‌యాదవ్ ఆధ్వర్యంలో కాకునూరు గ్రామంలో సమావేశాన్ని ఏర్పాటు చేసిన అనంతరం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. చౌదరిగూడ మండలం తుమ్మలపల్లి, లచ్చంపేట గ్రామాల్లో బీఆర్ఎస్ యువ నాయకుడు మురళీకృష్ణయాదవ్ ఆధ్వర్యంలో మండల, గ్రామాల బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. కొందుర్గు మండలం ఆగిర్యాల గ్రామంలో వైస్ ఎంపీపీ రాజేశ్‌పటేల్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, రామకృష్ణల ఆధ్వర్యంలో గ్రామ, మండల నాయకులు మన్నె శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం చేశారు. ఆయా కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు మల్లేశ్, మురళీధర్‌రెడ్డి, జగదీశ్వర్, శ్రీశైలం, రామకృష్ణ ఆధ్వర్యంలో నాయకులు ఆకుల మానయ్య, అబ్దుల్‌కలామ్, కుర్వ శ్రీను, నాగంకృష్ణ, గుడెం భీమయ్య, రమేశ్, రాజు, శ్రీనివాసులు, బాబురావు, రాంచంద్రయ్య, నర్సింహులు, గ్రామాల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భారీ మెజార్టీతో గెలిపించండి

చేవెళ్ల రూరల్ : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సోమవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చేవెళ్ల మండల పరిధిలోని గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. మండల పరిధిలోని చన్వెల్లి, ఇక్కారెడ్డి గూడ గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ.. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ చేవెళ్ల బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను అత్యధిక మెజార్టీలో గెలిపించాలని కోరారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మాజీ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన రైతు బంధు, రైతు బీమా, పేదింటి ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ తదితర ప్రజా సంక్షేమ పథకాలు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మర్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పెద్దొళ్ల ప్రభాకర్, బీఆర్ఎస్ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు, నాయకులు వంగ శ్రీధర్‌రెడ్డి, బీఆర్ఎస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు ఎదిరె రాములు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శివనీలచింటూ, వ్యసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ నర్సింహులు, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు తోట శేఖర్, కురుమ సంఘం మండల అధ్యక్షుడు కసిరె వెంకటేశ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నర్సింహులు పాల్గొన్నారు.

కేశంపేట మండలం కాకునూరు గ్రామంలో ఎంపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మాట్లాడుతున్న ఎంపీపీ రవీందర్‌యాదవ్



చేవెళ్లరూరల్ : చన్వెల్లి గ్రామంలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

కొందుర్గు మండలం ఆగిర్యాల గ్రామంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మైనర్‌పై లైంగిక దాడి.. 20 ఏండ్ల జైలు శిక్ష

మంచాల, ఏప్రిల్ 29 : బాలికపై లైంగిక దాడికి పాల్పడిన నిందితుడికి ఎల్‌బీనగర్ పోక్సో కోర్టు 20 ఏండ్ల జైలుశిక్షతోపాటు రూ.25 వేల జరిమానా విధించింది. ఎస్ఐ రవినాయక్ తెలిపిన ప్రకారం..నిందితుడు బుడ్డిడ బాలనర్సింహ(43) మండలం లోని లోయపల్లికి చెందినవాడు. కాగా 2016లో చండూరు మండలంలోని ఓ గ్రామానికి చెందిన కొందరు లోయపల్లిలో ఉన్న వారి బంధువుల ఇంటికి రాగా.. ఆ కుటుంబంలోని బాలికకు బాలనర్సింహ మాయమాటలు చెప్పి లైంగిక దాడికి పాల్పడగా.. నిందితుడికి 20 ఏండ్ల జైలుశిక్షతో పాటు రూ. 25 వేల జరిమానా విధిస్తూ కోర్టు తీర్పు ఇచ్చినట్లు ఎస్ఐ చెప్పారు. బాలిక కుటుంబానికి నష్టపరిహారంగా ప్రభుత్వం నుంచి రూ. 10 లక్షలు చెల్లించాలని ఆదేశాలు జారీ చేసిందన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదవాలి

అఖిలను సన్మానిస్తున్న తలకొండపల్లి జడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్

కడ్తాల్, ఏప్రిల్ 29 : విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని కష్టపడి చదవాలని తలకొండపల్లి జడ్పీటీసీ, మిషన్ భగరీథ మాజీ చైర్మన్ ఉప్పల వెంకటేశ్ అన్నారు. ఆమనగల్లు మండల పరిధిలోని మంగళ్‌పల్లి గ్రామానికి చెందిన బండ్ల మల్లేశ్‌ది నిరుపేద కుటుంబం. ఆర్థిక స్థోమత సరిగ్గా లేకపోవడంతో పదవ తరగతి పాసైన తన కుమార్తె అఖిల చదువును మధ్యలోనే ఆపేయాలనుకున్నాడు. స్థానిక నాయకులు విషయాన్ని ఉప్పల వెంకటేశ్ దృష్టికి తీసుకెళ్లగా.. ఉప్పల చారిటబుల్ ట్రస్టు తరపున అఖిల ఇంటర్ చదువుకు సహకరించడం జరిగింది. ఇటీవల విడుదలైన ఇంటర్ ఫలితాల్లో అఖిల బైపీసీ గ్రూపులో 990 మార్కులు సాధించి రాష్ట్రంలోనే మూడో ర్యాంక్ సాధించినట్లు ట్రస్టు సభ్యులు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉప్పల వెంకటేశ్ విద్యార్థిని అఖిలను సన్మానించారు. కార్యక్రమంలో శృతిలయ కల్చర్ అకాడమీ చైర్మన్ దాసు, ఆమనగల్లు ప్రభుత్వ పాఠశాల పీడీ సుశీల తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుతో అధిక లాభాలు

- పట్టు పరిశ్రమ, ఉద్యానవన శాఖ జిల్లా అధికారిణి నీరజాగాంధీ

తోటను పరిశీలిస్తున్న జిల్లా పట్టు పరిశ్రమ, ఉద్యానవనశాఖ అధికారిణి నీరజాగాంధీ

యాచారం, ఏప్రిల్ 29: ఆయిల్‌పామ్ సాగుతో అధిక లాభాలను ఆర్జించవచ్చని పట్టు పరిశ్రమ, ఉద్యానవన శాఖ జిల్లా అధికారిణి నీరజాగాంధీ అన్నారు. మండలంలోని మాల్, చింతపట్ల, నందివనపర్తి గ్రామాల్లో ఆమె సోమవారం పర్యటించారు. రైతులు సాగు చేస్తున్న ఆయిల్‌పామ్ తోటలను పరిశీలించారు. తోటలను పెంచుతున్న తీరును రైతులను అడిగి తెలుసుకున్నారు. వేసవిలో తోటలను సంరక్షించుకునే విధానంపై రైతులకు తగిన సలహాలు, సూచనలు, జాగ్రత్తలను ఆమె సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆయిల్ పామ్ సాగు చేపడితే ఎలాంటి సస్య రక్షణ చర్యలు తీసుకోవాలి, ఒక్కసారి సాగు చేస్తే ఎన్ని ఏండ్ల వరకు ఆదాయం వస్తుందో పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. మండల రైతులు విక్రమ్‌ను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో ఉద్యానవన సహాయ సంచాలకుడు సంజయ్‌కుమార్, ఉద్యానవన శాఖ అధికారిణి కనకలక్ష్మి, డ్రిప్ కంపెనీ కోఆర్డినేటర్లు, రైతులు పాల్గొన్నారు.

అభివృద్ధికి సహకరించకుండా ఆరోపణలా?

రోడ్డు విస్తరణ పనులను చూపుతున్న మున్సిపల్ చైర్మన్ నరేందర్

షాద్‌నగర్, ఏప్రిల్ 29 : షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని జడ్చర్ల రోడ్డు విస్తరణ పనులకు సహకరించకుండా కొందరు తప్పుడు ఆరోపణలు చేస్తూ వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కలిగేలా ప్రవర్తిస్తున్నారని షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ కె.నరేందర్ అన్నారు. సోమవారం ఆయన రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన అనంతరం మాట్లాడారు. హెచ్ఎండీఏ, మున్సిపల్ శాఖ, ఆర్ అండ్ బీ శాఖ నిబంధనల ప్రకారం రోడ్డు విస్తరణ పనులు కొనసాగుతున్నాయని, ఇందులో భాగంగానే ఉషోదయ సూపర్ మార్కెట్ భవన ప్రహరీని కూల్చేందుకు అధికారులు చర్యలు తీసుకుంటే ఆ భవన యజమాని అర్థం లేని ఆరోపణలు చేయడం దేనికి నిదర్శమన్నారు. రోడ్డు విస్తరణలో భాగంగా రోడ్డు మధ్య భాగం నుంచి 75 ఫీట్ల దూరంలో మురుగు కాల్వ నిర్మాణం ఉంటుందని, అక్కడి నుంచి మరో 25 ఫీట్ల దూరంలో భవన నిర్మాణాలు ఉండాలని చెప్పారు. పాతజాతీయ రహదారి భూమిని ఆక్రమించి నిర్మాణాలు చేసినా ఫలితం ఉండదని, సంబంధిత శాఖ అధికారులు అక్రమ కట్టడాలను కూల్చివేస్తారన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు నందీశ్వర్, నర్సింహ, వెంకట్రాంరెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, ఈశ్వర్‌రాజు, నాయకులు శంకర్, యుగేందర్, రవియాదవ్, ఎండీ ఎజాజ్‌అడ్డు, పిల్లి శేఖర్ పాల్గొన్నారు.

ఓటర్లకు స్లిప్పులను అందజేయాలి

- ఇబ్రహీంపట్నం ఆర్డీవో అనంతరెడ్డి

ఇబ్రహీంపట్నంలో ఓటర్లకు స్లిప్పులను అందజేస్తున్న ఆర్డీవో అనంతరెడ్డి

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 29 : పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా బీఎల్‌వోలు ప్రతి ఒక్కరికీ ఓటరు స్లిప్పులను అందజేయాలని ఇబ్రహీంపట్నం ఆర్డీవో అనంతరెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం అసెంబ్లీ పరిధిలో ఓటర్లకు స్లిప్పులను అందజేసే ప్రక్రియ చురుకుగా సాగుతున్నదన్నారు. ఎండతీవ్రత అధికంగా ఉన్నందున బీఎల్‌వోలు ఉదయం, సాయంత్రం సమయాల్లో ఓటర్లకు నేరుగా స్లిప్పులను అందజేయాలన్నారు. ముఖ్యంగా ఓటింగ్ శాతం పెరుగడానికి ఓటర్లకు స్లిప్పులు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మున్సిపల్ కమిషనర్ రవీంద్రసాగర్, తహసీల్దార్ సునీత, బీఎల్‌వోల సూపర్‌వైజర్ అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

ఆదిబట్ల : ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆదిబట్ల మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ అన్నారు. సోమవారం ఆదిబట్ల మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో బూత్ లెవల్ అధికారులతో కలిసి ఓటర్ స్లిప్పులను ఇంటింటికీ తిరిగి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మే 13న జరిగే ఎంపీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటును వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ఎస్ శ్రీనివాసులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నంరూరల్ : ప్రతి ఒక్క ఓటరుకు పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన ఓటరు స్లిప్పులను తప్పనిసరిగా అందించాలని సెక్టార్ అధికారి, పంచాయతీరాజ్ ఏఈ ఇంద్రసేనారెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మండల పరిధిలోని కర్ణంగూడ, చర్లపటేల్‌గూడ, కప్పాడు, తులేకలాన్, ఎలిమినేడు గ్రామాల్లోని పోలింగ్ బూతుల్లో ఓటర్ ఐడెంటిఫికేషన్ స్లిప్పులను ఆయన బీఎల్‌వోలతో కలిసి ఇంటింటికీ తిరిగి అందజేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల బీఎల్‌వోలు పాల్గొన్నారు.

ఓటరు స్లిప్పుల పంపిణీ

తుర్కయాంజాల్ : ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని తుర్కయాంజాల్ మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణరెడ్డి అన్నారు. మే 13న జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఓటర్లు తమ హక్కును వినియోగించుకునేందుకు మున్సిపాలిటీలో సోమవారం ఓటరు స్లిప్పులను సిబ్బందితో కలిసి ఆయన ప్రజలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపాలిటి సిబ్బంది ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆదిబట్ల మున్సిపల్ పరిధిలోని 9వ వార్డులో ఓటర్ స్లిప్పులను పంపిణీ చేస్తున్న కమిషనర్ తదితరులు

తుర్కయాంజాల్ : ఓటర్ స్లిప్పులను పంపిణీ చేస్తున్న మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణరెడ్డి

రూ.34 లక్షలు పట్టివేత

కొత్తూరు, ఏప్రిల్ 29: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సరైన ఆధారాలు లేని రూ.34 లక్షలను ఎఫ్ఎస్‌టీ టీమ్, కొత్తూరు పోలీసులు కలిసి స్వాధీనం చేసుకున్నారు. కొత్తూరు ఎస్ఐ శ్రీనివాస్ వివరాల ప్రకారం.. సోమవారం మధ్యాహ్నం కొత్తూరు నుంచి షాద్‌నగర్ వెళ్తున్న సీఎంఎస్ (బ్యాంకు నుంచి డబ్బులు తీసుకెళ్లే) వాహనం పై అనుమానం వచ్చి తనిఖీ చేశారు. అందులో రూ. 34 లక్షలు ఉన్నట్లు గుర్తించారు. ఆ డబ్బు నుంచి కొత్తూరు ఎస్‌బీఐ నుంచి వికారాబాద్‌ను తీసుకెళ్తున్నారని తెలిసింది. రసీదులను పరిశీలించగా.. నగదు తీసుకెళ్లే వాహనం నంబర్, బ్యాంకు రసీదుపై ఉన్న వాహనం నంబర్ తేడాగా ఉన్నాయి. దీంతో ఈ రూ.34 లక్షలను స్వాధీనం చేసుకున్నారు. ఆ డబ్బును జిల్లా గ్రీవెన్స్ సెల్‌కు తరలించామని సీఐ వివరించారు.

మండల కేంద్రంలో జరిగే కార్నర్ మీటింగ్‌కు గౌరెల్లి గ్రామం నుంచి పెద్దఎత్తున నాయకులు వెళ్లారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు లెక్కల విఠల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ తుడుం మల్లేశ్, పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు నల్లోల్ల పాండు ఆధ్వర్యంలో కార్యకర్తలు తరలివెళ్లారు. బీఆర్ఎస్ అభ్యర్థిని ఎంపీగా గెలిపించుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.
ఊూ పెద్దఅంబర్‌పేట, ఏప్రిల్ 29

బీఆర్ఎస్ యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షుడిగా శ్రీధర్‌రెడ్డి



నియామకపత్రాన్ని అందజేస్తున్న మాజీ మంత్రి సబితారెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య

చేవెళ్ల రూరల్, ఏప్రిల్ 29 : బీఆర్ఎస్ యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షుడిగా మండల పరిధిలోని ముడిమ్యాల్ గ్రామానికి చెందిన వంగ శ్రీధర్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సబితారెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య వంగ శ్రీధర్‌రెడ్డికి నియామక పత్రాన్ని అందజేశారు. చేవెళ్ల బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

పోలింగ్ బూత్‌ల పరిశీలన

యాచారం, ఏప్రిల్29: మండలంలోని సెక్టార్ 4లో పోలింగ్ బూత్‌లను మండల వ్యవసాయాధికారి సందీప్‌కుమార్ సోమవారం పరిశీలించారు. సెక్టార్ 4లో గల 5, 6, 7, 8, 18, 19, 20, 21, 22, 28, 29 పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. ఓటర్లకు బూత్ స్థాయి అధికారులు చేపట్టిన ఓటరు స్లిప్పుల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. అలాగే 30న మంచాలలోని రైతు వేదికలో రైతునేస్తం కార్యక్రమం కింద వీడియో ఎడ్యుకేషన్ ఉంటుందని, పీజేటీఏస్ఏయూ నుంచి శాస్త్రవేత్తలు ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రస్తుత కాలానుగుణ పరిస్థితుల ఆధారంగా సిఫార్సులు, సూచనలు అందజేస్తారని తెలిపారు. రైతులు సకాలంలో హాజరై సమాచారాన్ని పొందాలని సూచించారు. రైతులు తమ సమస్యల కోసం ప్రతి మంగళవారం క్లస్టర్‌లోని రైతు వేదికలను సందర్శించి వ్యవసాయ విస్తరణ అధికారి ద్వారా సమాచారాన్ని పొందవచ్చని తెలిపారు.

లో వోల్టేజీ సమస్య తీర్చండి

పెద్దఅంబర్‌పేట, ఏప్రిల్ 29: అబ్దుల్లాపూర్‌మెట్ మండలం తారామతిపేట గ్రామంలోని లోవోల్టేజీ సమస్యను తీర్చాలని ఎంపీటీసీ చేగూరి వెంకటేశ్ కోరారు. ఈ మేరకు సోమవారం డీఈకి వినతిపత్రం అందజేశారు. గ్రామంలోని పలు కాలనీల్లో లోవోల్టేజీ కారణంగా తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లున్నారని చెప్పారు.

మురుగును మూసీకి మళ్లించండి

జీహెచ్ఎంసీ , పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ నుంచి వచ్చే డ్రైనేజీ మురి కి నీటిని తారామతిపేట చెరువులోకి కలపడం వల్ల దోమలు పెరిగిపోయాయని, భూగర్భజలాలు కాలుష్యమవుతున్నాయని వెంకటేశ్ అన్నారు. మురుగు నీటిని మూసీలోకి కలుపాలని ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు.